Namasthe Telangana    Dt 28/11/17.

# భలే మంచి రోజు



రెండు చారిత్రక ఘట్టాలకు నగరం వేదిక కానుంది. నవంబర్ 28 గ్రేటర్ చరిత్రలో ప్రత్యేకతను సంతరించుకోనున్నది. ఒక పక్క ప్రధాని చేతుల మీదుగా మెట్రో రైలు ప్రారంభోత్సవం, మరో పక్క ఇవాంకా ట్రంప్ లాంటి అతిరథులు హాజరవుతున్న విశ్వ వాణిజ్య సదస్సు మొదలవుతుండడం. ఈ రెండు ఉత్సవాల కోసం నగరం అందంగా ముస్తాబైంది. ప్రపంచస్థాయి టెక్నాలజీతో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న హైదరాబాద్ మెట్రో ప్రారంభానికి ముందే అనేక రికార్డులు సాధించి ఘనతను చాటుకుంది. పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్‌తో రూపుదిద్దుకున్న అతి పెద్ద ప్రాజెక్టుగా చరిత్రకెక్కిన మెట్రో, 30 కిలోమీటర్ల దూరంతో ప్రయాణం ప్రారంభించడం మరో రికార్డుగా నిలుస్తున్నది. మరోవైపు అంతర్జాతీయ వాణిజ్య సదస్సుతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయి. ప్రపంచస్థాయి వాణిజ్యవేత్తలు వస్తుండడంతో అదేస్థాయిలో ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. నగరకీర్తిని విశ్వవ్యాప్తం చేసే రెండు సంబురాలు ఒకే రోజు నిర్వహిస్తుండడంతో భాగ్యనగరం పండుగశోభతో కళకళలాడుతున్నది.

-సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ



## మీ రాక కోసం..

- ప్రపంచ వాణిజ్య సదస్సుకు సిద్ధమైన నగరం
- రూ.43కోట్లతో బల్దియా ఏర్పాట్లు
- ముస్తాబైన హైటెక్స్ పరిసరాలు
- అడుగడుగునా నిఘా

23



## నిన్న స్వప్నం.. నేడు సత్యం

- మెట్రో రైలు ప్రారంభానికి ఘనంగా ఏర్పాట్లు
- ప్రధాని రాకకోసం పటిష్ఠ ఏర్పాట్లు
- ముస్తాబైన మియాపూర్
- పరిశీలించిన మంత్రి కేటీఆర్

మెయిన్‌లో.



ప్రపంచ వాణిజ్య సదస్సుకు ముస్తాబైన హెచ్ఐసీసీ



ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మియాపూర్ మెట్రోస్టేషన్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి కేటీఆర్